# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శనివారం 07
సెప్టెంబర్ 2024, పేజీలు 03


మట్టి వినాయకులను పూజిద్దాం

# పర్యావరణాన్ని కాపాడుకుందాం

## ....జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతనిధి,సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్ :**

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ప్రజలు మట్టి వినాయకులను పూజించాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన బంకమట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పండుగ సందర్భంగా ప్రజలంతా మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణ పరిరక్షణలో, కాలుష్య నియంత్రణలో భాగస్వాములు కావాలని తెలిపారు. మట్టి వినాయకులను పూజించడంతో చెరువులు, జలాశయాలు కలుషితం కాకుండా రక్షించబడతాయని, బంకమట్టి వినాయకులను పూజించడం మన సంస్కృతి అని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో రూపొందించిన వినాయక విగ్రహాలకు వివిధ రసాయనాల కలయికతో చేసిన రంగులు వేసి తయారు చేసిన వాటిని నిమజ్జనం చేసినప్పుడు తొందరగా నీటిలో, మట్టిలో కలవకపోవడంతో నీరు, నేల కలుషితమవుతాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, జల వనరుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మట్టితో తయారు చేసి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం చెరువు మట్టి గణపతి మట్టి సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండల అధికారి నాగేశ్వర్రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, అధికారుల సంఘం అధ్యక్షులు దుర్గాప్రసాద్, పర్యావరణ పరిరక్షకుడు గుండేటి యోగేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






ధరణి పెండింగ్ దరఖాస్తులను

## త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ సెప్టెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్**

ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధరణి, ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, తదితర అంశాలపై మండల తాసిల్దారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ స్థలాల హద్దులను గుర్తించి రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఇప్పటివరకు మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. కాలేశ్వరం 27, 28 ప్యాకేజ్ లో భాగంగా మండలాల వారిగా భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ఓ భుజంగ్ రావు, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఎస్ఈ లక్ష్మి, ఈడియం నదీమ్, తహసిల్దార్లు, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 41.5 కోట్ల రూపాయల వ్యయంతో క్యాతన్పల్లి మున్సిపాలిటీకి త్రాగునీరు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల,06, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని క్యాతన్పల్లి మున్సిపాలిటీకి అమృత్ 2.0 పథకంలో భాగంగా 41.5 కోట్ల రూపాయల నిధులతో పూర్తి స్థాయిలో త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతన్పల్లి మున్సిపల్ పరిధిలోని అమ్మ గార్డెన్స్ సమీపంలో అమృత్ 2.0 పథకంలో భాగంగా నూతనంగా నిర్మించే వాటర్ ట్యాంకుకు


మిగితా 2లో



## ఇంద్రవెల్లి మండలంలో మార్కగూడ,గిన్నేర,పాతగూడ,లాల్ టేకిడ్ గ్రామాలలో సందర్శించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాదు,06సెప్టెంబర్,సూర్య మేజర్ న్యూస్**

ఇంద్రవెల్లి మండలం మర్కగూడ వర్షానికి దెబ్బతిన్న వంతెన, అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి నిల్వ ఉన్న సరుకులను, రికార్డులను పరిశీలించి, చిన్నారులకు భోజనం వడ్డించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా. అనంతరం ఇంద్రవెల్లి మండలం మూత్నూర్ సెక్టార్ గిన్నెర అంగన్వాడి కేంద్రం లో శుక్రవారం ఏర్పాటు చేసిన పోషణ అభియాన్ కార్యక్రమం లో పాల్గొని, పాటగూడ, లాల్ టెకిడ్ లో వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను, వంతెనలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి అంగన్వాడి కేంద్రం లో అందిస్తున్న మధ్యహ్నం భోజనం ను పరిశీలించి , చిన్నారులకు భోజనం వడ్డించారు. మొబైల్ యాప్ ద్వారా హాజరు నమోదును పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటించి భోజనం అందించడం లేదని పప్పుతో పాటు ఆకుకూరలు, కూరగాయలతో పౌష్టికాహారాన్ని అందించాలని, బలమైన ఆహారం అందించినపుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఆన్నారు. అనంతరం పోషణ అభియాన్ లో భాగంగా సెప్టెంబర్ పోషణ మాసం లో గిన్నెర అంగన్వాడి కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొని బాలమృతం తో చేసిన లడ్డూలను చిన్నారులకు అందించి గ్రోత్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఆర్డిఓ. సాయన్న, డిఈఈ.,పిశివరామ్, ఎంఆర్ఓ.,.రమేష్, ఏసిడిపిఓ మిల్కా, సూపర్వైజర్, అంగన్వాడి టీచర్,ఏఎన్ఎంఎం. ఆశ వర్కర్, తదితరులు ఉన్నారు.






సూర్య
శనివారం 07 సెప్టెంబర్ 2024

## 41.5 కోట్ల రూపాయల వ్యయంతో క్యాతన్పల్లి మున్సిపాలిటీకి త్రాగునీరు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ

మొదటి పేజీ తరువాయి...




జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేకానంద, మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్పర్సన్ జంగం కళ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ క్యాతన్పల్లి పట్టణానికి త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పైప్లైన్, వాటర్ ట్యాంక్ల ద్వారా నల్లా కనెక్షన్లతో త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని, ప్రజా సంక్షేమం కొరకు ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా అధికార యంత్రాంగంతో కలిసి పని చేస్తామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2.0 పథకంలో భాగంగా క్యాతన్పల్లి మున్సిపల్ పరిధిలో 41.5 కోట్ల రూపాయల నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జనాభా ప్రాతిపదికన భవిష్యత్తులో సైతం ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా శాశ్వత ప్రాతిపదికన ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సంబంధిత అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో నాణ్యతతో కూడిన పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


### కుటుంబ సభ్యులకు
## నిత్య అవసరం సరుకులు అందజేత

**సిరికొండ సెప్టెంబర్ 6 సూర్య మేజర్ న్యూస్**

రెండు నెలల క్రితమే తల్లి మృతి తండ్రి మూర్చ వ్యాధితో



శనివారం మృతి చెందాడు ఇద్దరు పిల్లలు అనాథల య్యారు సిరికొండ గ్రామ పంచాయతీ లో దాసరి శ్రీను మల్టీ పర్పస్ కార్మికుడిగా పనిచేస్తుండే అమ్మ నాన్న ఇద్దరు మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న ఆపద్బాంధవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబానికి నిత్య అవసరం సరుకులు గ్రామస్తులు ద్వారా అందించారు... సిరికొండ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు దాసరి శ్రీనివాస్ మరణించిన సంధర్భంగా అంత్యక్రియల కోసం సిరికొండ గ్రామస్తులు మరియు యువకులు చందాలు జమ చేసారు మొత్తం జమ 42450, ఖర్చు 11500, మిగిలిన డబ్బులు దాసరి శ్రీనివాస్ కూతురు మేఘన పేరు పైన బ్యాంక్ లో డిపాజిట్ చేసారు సకరించిన గ్రామస్తులు మరియు యువకులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెంటన్న, చందు, మల్లేష్, దత్తు, స్వామి, రమజాన్, గ్రామ యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బోథ్ వ్యవసాయ సహకార సంఘము చైర్మన్ పై సస్పెన్షన్
### - పంతం నెగ్గించుకున్న కాంగ్రెస్ నాయకులు
### - ఆసక్తికరంగా మారిన బోథ్ రాజకీయం



**బోథ్ సెప్టెంబర్ 6,సూర్య మేజర్ న్యూస్**

బాధ్యతయుతమైన పదవిలో ఉంటూ సక్రమంగా విధులు నిర్వహించడం లేదనే ఆరోపణలతో పలుమార్లు కాంగ్రెస్ పార్టీ కి చెందిన డైరెక్టర్ లు డీసీఓ, కి జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేయడంతో స్పందించిన జిల్లా అధికారులు సొసైటీ చైర్మన్ కదం ప్రశాంత్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన డైరెక్టర్ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ లు మాట్లాడుతూ బాధ్యతయుతమైన పదవిలో ఉంటూ రైతులకు అండగా ఉండాల్సిన నాయకులు ఇష్టరీతిన వ్యవహరిస్తున్నారని మాండిపడ్డారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవడంతో భవిష్యత్తు లో పని చేసేవారు బాధ్యతగా వ్యవహరిస్తారని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, సొసైటీ డైరెక్టర్ లు గొర్ల రాజు యాదవ్, చాట్ల ఉమేష్, నారాయణ, పోశెట్టి పాల్గొన్నారు.

### మట్టి విగ్రహం ప్రతిష్టించుదాం
## పర్యావరణాన్ని కాపాడుదాం



**తలమడుగు సెప్టెంబర్ 6 సూర్య మేజర్ న్యూస్:**

రంగురంగులుగా కలర్ ఫుల్ గా కనిపిస్తుంది కదా అని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణేష్ విగ్రహాలను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయొద్దని దానివల్ల జనాలకు ఇబ్బంది కలిగే అవకాశాలు ఉన్నాయని మట్టి వినాయకులను ప్రతిష్టించాలని తాసిల్దార్ రాజ్ మోహన్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరా క్రాంతి పథం ఐకెపి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ రాజ్ మోహన్ ఎంపీడీవో శేఖర్ లు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఏపిఎం స్వామి మాట్లాడుతూ యువకులు వినాయక చవితి నిర్వాహకులు ప్రజలంతా కూడా మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుంటే పర్యావరణాన్ని కాపాడుకునే వాళ్ళం అవుతామని అంతా మంచే జరుగుతుందని ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు కాటిపెల్లి సునీత రెడ్డి, ఐకెపి కార్యాలయం అధికారులు ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఫర్టిలైజర్ షాపుల్లో ధరల పట్టిక పెట్టాలి
### - వ్యవసాయాధికారి సంగీత


**జన్నారం, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్**



జన్నారం మండలంలోని వివిధ గ్రామాలలో గల ఫర్టిలైజర్ షాపుల్లో తప్పకుండా ధరల పట్టికను ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారి కస్తూరి సంగీత పేర్కొన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ షాపుల్లో డీలర్లు యూరియా విత్తనాలు క్రిమిసంహారక మందులకు సంబంధించిన ధరల పట్టికను అందుబాటులో ఉంచాలని లేనియెడల డీలర్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డీలర్ల నుంచి కొనుగోలు చేసిన వాటికి బిల్లులు తప్పనిసరిగా రైతులకు ఇవ్వాలని అలాగే బిల్లులు అడిగి తీసుకోవలసిన బాధ్యత రైతులపై ఉందని సంగీత తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన చౌహాన్ అత్మారావు కోసు పటేల్ గూడ గ్రామస్తులు సన్మానం

**సిరికొండ, సెప్టెంబర్ 6 ,సూర్య మేజర్ న్యూస్**




టీచర్ డే పురస్కారించుకోని ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీతలు పొందిన చౌహాన్ అత్మారావు సిఆర్టీ గా కోసు పటేల్ గూడ ప్రాథమిక పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న సందర్భంగా అత్మరం కు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుషి గుప్తా ఎమ్మెల్యే వెడ్మం బొజ్జు పటేల్ చేతులు మీదుగా అవార్డు పొందారు.

### కోసు పటేల్ గూడ గ్రామస్తులు శాలువాతో సన్మానం

ఉట్నూర్ ఐటిడిఏ పీవో ఖుష్బూ గుప్తా ఎమ్మెల్యే వెడ్మం బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులుగా అవార్డ్ పొందిన సందర్భంగా మా గ్రామ కోసు పటేల్ గూడ నుంచి అవార్డు రావడం చాలా ఆనందంగా అన్నారు కోసు పటేల్ గూడ గ్రామస్తులు బాడి పిల్లలు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపాలి భవిష్యత్తులో చదువు అంటేనే మనము ముందుకు పిల్లలు ఇప్పటికే మంచిగా శిక్షణలో ఉన్నారు ఉపాధ్యాయులు పిల్లలకు చాలా చక్కగా బడి నేర్పిస్తున్నారు పిల్లలకు చదువు మీద దృష్టి పెట్టాలి అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ రావుజీ, దేవరి కుమరం జంగుబాపు, కుమరం యాదవ్ రావు, మహజన్ కోరేంగ వాగు, కరబరి కుమరం కోసెరావ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఆల్ఫోర్స్ పాఠశాలలో
## ముందస్తు వినాయక చవితి వేడుకలు



**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 6,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పట్టణం లోని కాలేజ్ రోడ్డు లో ని ఆల్ఫోర్స్ పాఠశాల లో ముందస్తు వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థి,విద్యార్థినిలు ఉల్లాసం గా మట్టి తి గణపతి విగ్రహాలు తయారు చేసి, పూజలు నిర్వహించారు. ప్రతి ఒకరు మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని కోరారు.

## బీజేపి పార్టీ సభ్యత్వ నమోదు

**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 06,సూర్య మేజర్ న్యూస్**

వ ండలంలోని నర్సాపూర్, బాబా పూర్, కంజర్, బోరిగాం, గ్రామాలలో శుక్రవారం రోజున బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదును చేపట్టారు. మండల కన్వీనర్ అద్వాల రమేష్, పార్టీ మండల అధ్యక్షుడు పొలాస గోవర్ధన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ కో కన్వీనర్లు చందు రెడ్డి, రంజిత్, జీవన్ రెడ్డి, సురేష్, మోహన్ రెడ్డి, ప్రవీణ్ బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ సిబ్బంది ప్రభాకర్ కుటుంబానికి చెక్కు అందజేత

**ముధోల్, సెప్టెంబర్6,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలంలోని ఎడ్బిడ్ గ్రామంలోని మిషన్ భగీరథలో వాటర్ మెన్ గా పని చేస్తున్న పందిరి ప్రభాకర్ గత ఆగస్టు నెలలో



గుండెపోటుతో మృతి చెందాడు. పేద కుటుంబ కావడం, కుటుంబానికి పెద్ద దిక్కు అయిన ప్రభాకర్ మృతి చెందడంతో ఆ కుటుంబం జీవనాధారాన్ని కోల్పోయింది. దింతో ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి, మాజీ పిఏసిఎస్ చెర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు రావుల శ్రీనివాస్ మిషన్ భగీరథ అధికారులకు పలు మార్లు ప్రభాకర్ కుటుంబ ఆర్థిక పరిస్థితి, ఆర్థిక సహాయం చేయాలని విన్నవించారు. దింతో సానుకూలంగా స్పందించిన మిషన్ భగీరథ ఈఈ సందీప్, సంబంధిత ఎవరెస్ట్ ఏజెన్సీ జిఎం సంతోష్ రెడ్డి సహకారంతో రూ. 296490ల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం మిషన్ భగీరథ కార్యాలయంలో అందజేశారు. ఇందులో అకౌంటెంట్ జగదీష్, ఇంద్యం విట్టల్ రెడ్డి, రాజారెడ్డి, పందిరి సాయిలు, బెజ్జంకి సాయి రెడ్డి, సురేష్ తదితరులు ఉన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం-ఎమ్మెల్యే రామారావు పటేల్

**భైంసా టౌన్,సెప్టెంబర్ 06,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్ఠించుకుని పర్యావరణాన్ని కాపాడుకోవాలని,పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని,పర్యావరణహితం అందరి అభిమతంగా మారాలని అన్నారు. ఇందులో హిందూ ఉత్సవ సమితి అధ్యక్ష,కార్యదర్శులు పెండెపు కాశీనాథ్,కపిల్ సిందే,సభ్యులు బబ్రుమహారాజ్,విలాస్ గాదేవార్,డా.నగేష్,తూమొల్ల దత్తాత్రి, మల్లేష్, గోపాల్ కిషన్,రాము,రాజేశ్వర్,పాపయ్య,నవీన్, కుమార్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన జిఎం

**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్.**



వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పట్టణంలోని సీఈఆర్ క్లబ్ లో సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులకు, పరిసర ప్రాంత ప్రజలకు శుక్రవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ చేతుల మీదుగా పర్యావరణ హిత మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ మందమర్రి ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్, అధికారుల సంఘం అధ్యక్షులు పైడీశ్వర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ప్రభాకర్ ఎన్విరాన్మెంట్ అధికారి, డివై పిఎం ఎండి ఆసిఫ్ పాల్గొన్నారు.



## నిండు కుండల కడెం ప్రాజెక్టు - ప్రాజెక్టు గేట్లనుండి గోదావరి లోకి నీటి విడుదల - పర్యాటకులతో ప్రాజెక్టు సందడి

**కడెం,సెప్టెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు గాను కడెం



ప్రాజెక్టులోకి భారీ వరద నీరు వచ్చి చేరడంతో అధికారులు నీటిని గేట్లను పైకెత్తి గోదావరిలోకి వదులుతున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో పర్యాటకులు కడెం ప్రాజెక్టు వద్దకు భారీగా తరలి వచ్చారు. వచ్చిన పర్యాటకులు ప్రాజెక్టు అందాలను తిలకించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలను దిగారు.

## ప్రాజెక్టు రోడ్డుపై రోడ్ ఏర్పాటు చేయాలి - బుర్ర రాజ్ కుమార్, మాసాయిపేట్



ప్రాజెక్టు పైకి వెళ్ళాలంటే చాలా కష్టంగా ఉంది. ప్రాజెక్టు అందాలను చూడడానికి చాలా మంది వస్తుంటారు కానీ ప్రాజెక్టు రోడ్డు చాలా గుంతలమయం అయి వుంది. ఎమ్మెల్యే,ప్రాజెక్టు అధికారులు , నాయకులు స్పందించి ప్రాజెక్టు పైకి వెళ్ళే వారి కోసమై ఇప్పుడు రోడ్డు పై తాత్కాలిక ఏర్పాట్లు చేసి వర్షా కాల అనంతరం శాశ్వత ఏర్పాట్లు చేయాలి.

## మాన్కపూర్‌లో ఎంఎల్ఎచ్‌పి అధ్వర్యంలో వైద్య శిబిరం

**బజార్ హత్నూర్,సెప్టెంబర్06,సూర్య మేజర్ న్యూస్**

బజార్ హత్నూర్ మండలం లోని భూతాయి (కె )ఆరోగ్య ఉప కేంద్రం మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ అభిషేక్ అధ్వర్యంలో ఉపకేంద్ర అనుబంధ మారుమూల గిరిజన గ్రామం అయిన మాన్కపూర్ లో శుక్రవారం ఉదయం వైద్య శిబిరం ఏర్పాటు చేసి అక్కడి గిరిజనులకు వైద్యం అందించారు. మాన్కాపూర్ గ్రామానికి సరిగా రోడ్డు, రవాణా సౌకర్యం లేనందున 3 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి వైద్యం అందించినట్లు వైద్య బృందం తెల్పింది. ఆ గ్రామంలో ని 55 మందికి సాధారణ వైద్యం అందించామని, అల్లే 8 మంది జ్వర పీడితులకు చికిత్స అందించడంతో పాటుగా వారి రక్త నమూనాలను సేకరించి పరీక్షకు పంపినట్లు వివరించారు. రక్త పరీక్షలు జరిపిన పిదప వారికి తగిన వైద్యం అందిచడం, తగిన సూదులు, మాత్రలు ఇవ్వనున్నామన్నారు. వర్షాలు కురుస్తున్న కారణంగా వ్యాధుల పట్ల తగు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత విషయం పై అవగాహన కల్పించారు. ఈ శిబిరం లోఏఎన్ఎంఅన్నపూర్ణ, శ్రీలత, ఆశా పారుబాయిలు పాల్గొన్నారు.

## తోటి ఆటో డ్రైవర్ దశదినకర్మకు యూనియన్ తరపున ఆర్థిక చేయూత

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

అనారోగ్యంతో మృతి చెందిన తమ తోటి ఆటో డ్రైవర్ అమరవాది నివాసి నంది శ్రీనివాస్ దశదినకర్మకు రామకృష్ణాపూర్ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ తరపున గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, యూనియన్ అధ్యక్షుడు ఎనగంటి సంపత్,ఆటో ఇన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## శాంతియుతంగా గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి - బెల్లంపల్లి ఆర్డీఓ వారకృష్ణ

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఒక్కరు గణేష్ నవరాత్రులను శాంతియుతంగా జరుపుకోవాలని బెల్లంపల్లి ఆర్డీవో పి. హరికృష్ణ



కోరారు. శుక్రవారం ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులతో ఆయన గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై సమీక్షించారు. గణేష్ మండపాల నిర్వాహకులు ప్రజలకు ఇబ్బంది లేకుండా బస్తీలలో ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. గణేష్ నిమజ్జనం నాడు మున్సిపల్ పరిధిలోని 34 వార్డుల్లో లైటింగ్, శానిటేషన్, తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు ఇవ్వవద్దన్నారు. పోలీసు అధికారులు బెల్లంపల్లి లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవయ్య కు సూచించారు. ఈ సమీక్షలో మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత, మండల తహసీల్దార్ జ్యోత్స్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు, టూటౌన్ ఎస్సై కె. మహేందర్ తోపాటు పలువురు కౌన్సిలర్లు, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రగతి మైదానం లో అథ్లెటిక్ పోటీలు

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ప్రగతి మైదానంలో వార్షిక క్రీడా పోటీలలో భాగంగా శుక్రవారం అథ్లెటిక్ పోటీలు డీజీఎం పర్ అరవింద్ రావు ప్రారంభించినారు. ఈ సందర్భంగా అరవింద్ రావు మాట్లాడుతూ,



ఉద్యోగులు వారి విధులు నిర్వహిస్తూనే, క్రీడా పోటీలలో తమ ప్రతిభ ను ప్రదర్శించడం చాలా సంతోషకరమైన విషయమని, అలాగే ఈరోజు అథ్లెటిక్ ఆటల పోటీలు ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని, క్రీడాకారులు తమ యొక్క క్రీడా స్ఫూర్తిని ఆటల్లో ప్రదర్శించి, కోల్ ఇండియా స్థాయిలో గెలుపొందడానికి ప్రతి ఒక్కరు తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్, క్రీడల గౌరవ కార్యదర్శి కే సృజన్ పాల్, స్పోర్ట్స్ సూపర్వైజర్ సిహెచ్ అశోక్, పలువురు అధికారులు, పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**కడెం,సెప్టెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని మాసాయిపేట గ్రామానికి చెందిన నేరెళ్ల శ్రీనివాస్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు ఆదేశాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో మంచాన పడినప్పుడు, భారీగా ఖర్చులు అవడంతో ఆర్థిక పరిస్థితులు బాగాలేక సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు పెట్టుకోగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రావడంతో శ్రీనివాస్ కళ్ళలో ఆనందం చూడడం జరిగిందని గ్రామ పార్టీ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఇందులో దుర్గం రాజేష్, రాజేశ్వర్, తోట్ల ఓజన్న, కుంటాల నర్సయ్య, బుర్ర రాజ్ కుమార్, ముంజ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

